RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 296 | గురువారం 09 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## పోలింగ్‌కు సర్వం సిద్ధం

### నేడు కేరళ, అసోం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు...

అసోం, కేరళ, పుదుచ్చేరిలో గురువారం ఒకే విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగం

అసోంలో వరుసగా మూడోసారి గెలుపుపై బీజేపీ ధీమా

కేరళలో అధికారాన్ని నిలబెట్టుకోవాలని పినరయి విజయన్ సర్కార్ పోరాటం

పుదుచ్చేరిలో ఐదోసారి సీఎం పీఠంపై ఎన్. రంగస్వామి కన్ను

2



దేశవ్యాప్తంగా రాజకీయ ఆసక్తిని రేకెత్తిస్తున్న అసెంబ్లీ ఎన్నికల పర్వంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రేపు (ఏప్రిల్ 9) గురువారం నాడు రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. అసోం, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత ప్రజలు తమ తీర్పును ఇవ్వనున్నారు. మూడు ప్రాంతాల్లో కలిపి 6.1 కోట్లకు పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికలు ప్రాంతీయ, జాతీయ పార్టీలకు ఒక అగ్నిపరీక్షగా మారనున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఈ ఎన్నికల ఫలితాలను కూడా మే 4వ తేదీన ప్రకటించనున్నారు

## బెంగాల్‌లో లక్షలాది ముస్లిం ఓట్లను న్యాయపరిశీలనలో ఉంచారు:

-అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం



2

## తమిళనాడులో ఈసీ కొరడా...

### సీఎస్‌పై బదిలీ వేటు, కొత్త సీఎస్‌గా సాయికుమార్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు ఈసీ కీలక చర్యలు

ప్రస్తుత సీఎస్ మురుగానందంపై వేటు, కొత్త సీఎస్‌గా ఎం. సాయికుమార్

డీవీఏసీ చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ సందీప్ మిట్టల్ నియామకం

బదిలీ అయిన అధికారులకు ఎన్నికల విధులు వద్దని స్పష్టం

నిష్పక్షపాత ఎన్నికల కోసమే ఈ చర్యలని తెలిపిన ఈసీ




2

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎన్. మురుగానందంను తక్షణమే ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం. సాయికుమార్‌ను కొత్త సీఎస్‌గా నియమించింది. ఈ మార్పులను వెంటనే అమలు చేసి, బుధవారం సాయంత్రం 6 గంటలలోపు నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాత వైఖరి, పారదర్శకత కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. ఈ మార్పులతో పాటు పరిపాలనలో మరో కీలక మార్పు కూడా చేసింది.

## కష్టపడిన వారిని గుర్తించడమే పార్టీ సిద్ధాంతం

'మై టీడీపీ యాప్' టాప్ పెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

మంగళగిరి టీడీపీ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశం

కార్యకర్తలను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న వైనం

2



## వందేళ్లయినా అమరావతి పూర్తి కాదు

'మావిగన్' నచ్చకపోతే 'అయోధ్య' అని పేరు పెట్టుకోండి: నాని

మావిగన్ ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్

అమరావతిలో రాధాకృష్ణ బ్యాచ్ ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్

ఆంధ్రప్రదేశ్ రాజధాని వ్యవహారం, ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కృష్ణా జిల్లా ముస్తాబాద్‌లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అటు రాజధాని అంశంపై, ఇటు మీడియా సంస్థల తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్ విసిరారు.



2


## కేసీఆర్,హరీశ్ పిటిషన్లు.. పీసీ ఘోష్ కమిషన్ పై తీర్పు వాయిదా

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ వేసిన ప్రభుత్వం

కమిషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేసీఆర్, హరీశ్ పిటిషన్లు

ఈ నెల 22కి తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

2




తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకల కేసును విచారించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. కమిషన్ భవితవ్యం ఏమిటన్నది తేల్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం మరికొంత సమయం తీసుకుంది. ఈరోజు ఈ వ్యవహారంపై వాదనలు విన్న చీఫ్ జస్టిస్ ధర్మాసనం, తుది తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## ప్రభుత్వ అప్పుల్లో భారీ తేడా ఉంది...

## గవర్నర్ జోక్యం చేసుకోవాలి

ప్రభుత్వ అప్పులపై ఆర్థిక శాఖ తప్పుడు లెక్కలు చూపిందని గవర్నర్‌కు బొత్స ఫిర్యాదు

2024-25లో రూ. 20,500 కోట్లకు పైగా అప్పులు తక్కువగా చూపారని ఆరోపణ

ఆఫ్-బడ్జెట్ రుణాలు, పబ్లిక్ అకౌంట్ నిధులను దాచిపెట్టారని విమర్శ

తప్పుడు సమాచారాన్ని ఉపసంహరించుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



2

## నా... మాట!

వలస కూలీలకు మోక్షం ఎప్పుడు!
దౌర్భాగ్యం దేశాలు దాటుతుంటే,
గల్ఫ్ బాధితుల గోస ఏ ప్రభుత్వాలకు మొర
ముట్టేది..
అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టు,
సకల సౌభాగ్యల భారతదేశంలో పొట్టకూటి కోసం
పక్క దేశాలకు వాలసేల్లడం ఇంకెన్నాళ్లు..
నిరుద్యోగం చాపకింద నీరులా విస్తరిస్తుంటే,
రాజకీయం పెట్టుబడి వ్యవస్థలకు దోచిపెడుతుంది!
నీతి,నిజాయితీగా ఓటు వేసిన అది చెల్లని రూపాయి
కిందనే జమ అవుతుంది..
పేదప్రజల బతుకురాతలను మార్చేప్రభుత్వాలను,
ఏ ఆన్ లైన్ లో ఆర్డర్ పెట్టి కొనుగోలు చేసేది..
నాయకుల మాటలు అంగట్లో సరుకులకన్నా,
ఆధ్వనంగా మారుతున్నాయి..
మాటకు కట్టుబడనీ లీడర్లే ఇప్పుడు పెత్తనం
చేస్తున్నారు..
ప్రజాస్వామ్యం ఇంకా ఎప్పుడు వర్ధిల్లేది,
ప్రజలు ఎన్నడు స్వేచ్ఛ వాయువులను పీల్చేది..
ఇంకా కుల,మతాల పెనుమంటల్లోనే నా దేశం
పొగసురుతుంది..
అబద్దాల హామీలతోనే నా దేశం తెల్లారుతుంది..

పెద్దపల్లి రాజన్న...
Cell :9848174314

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in
గురువారం 09 ఏప్రిల్ 2026

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

అసోం
అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే కూటమిలో భాగంగా బీజేపీ వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పట్టుదలగా ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ ఎన్నికల్లో పార్టీ ప్రచారానికి సారథ్యం వహిస్తున్నారు. 2016-2021 మధ్యకాలంలో శర్బానంద సోనోవాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.
మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ నేతృత్వంలో పునరుజ్జీవం కోసం ప్రయత్నిస్తోంది. ఆరు పార్టీలతో కూటమి ఏర్పాటు చేసి బరిలోకి దిగుతోంది. అఖిల్ గొగోయ్‌కు చెందిన రైజోర్ దళ్, లురిన్‌జ్యోతి గొగోయ్ నేతృత్వంలోని అసోం జాతీయ పరిషత్ ఈ కూటమిలో కీలక పార్టీలుగా ఉన్నాయి.
రాష్ట్రంలో మొత్తం 2.5 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో దాదాపు సమానంగా 1.25 కోట్ల మంది పురుషులు, మహిళలు ఉన్నారు. అలాగే 318 మంది ట్రాన్స్‌జెండర్లు, 18-19 ఏళ్ల మధ్య వయసున్న 6.42 లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు.
కేరళ
దేశంలో కమ్యూనిస్టులకు చివరి కంచుకోటగా ఉన్న కేరళలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు సీపీఎం నేత, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాష్ట్రంలోని 140 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. గత నాలుగు దశాబ్దాలుగా కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వస్తున్నాయి.
అయితే, 2021లో సీపీఎం నేతృత్వంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) వరుసగా రెండోసారి గెలిచి ఈ సంప్రదాయానికి తెరదించింది. ఇంతకుముందు ఎల్‌డీఎఫ్ 1980, 1987, 1996, 2006, 2016లో అధికారంలోకి వచ్చింది. మరోవైపు, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ఈసారి ఎలాగైనా తిరిగి అధికార పగ్గాలు చేపట్టాలని భావిస్తోంది. ఈ కూటమి 1982, 1991, 2001, 2011లలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది.
కేరళలో మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.39 కోట్ల మంది మహిళలు, 1.32 కోట్ల మంది పురుషులు, 273 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. 4.66 లక్షల మంది యువత తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు.
పుదుచ్చేరి
కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని 30 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక్కడ ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆల్ ఇండియా ఎన్.ఆర్. కాంగ్రెస్ (ఏఐఎన్‌ఆర్‌సీ) అధినేత, ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రి పీఠంపై కన్నేశారు. కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన 76 ఏళ్ల రంగస్వామి, 1990లలో మంత్రిగా పనిచేశారు.
2001లో తొలిసారి, 2006లో రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌తో విభేదాల కారణంగా 2008లో వైదొలిగి, సొంతంగా ఏఐఎన్‌ఆర్‌సీ పార్టీని స్థాపించారు. 2011లో మళ్లీ గెలిచి మూడోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2016-2021 మధ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించి, 2021లో ఎన్డీయే కూటమిలో భాగంగా నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు.
ఇక్కడ మొత్తం 9.44 లక్షల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 5 లక్షల మంది మహిళలు, 4.43 లక్షల మంది పురుషులు, 139 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 23,033 మంది యువత తొలిసారి ఓటు వేయనున్నారు.

# కష్టపడిన వారిని గుర్తించడమే పార్టీ సిద్ధాంతం

కష్టపడి పనిచేసే వారిని గుర్తించడమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, 'మై టీడీపీ యాప్'ను సమర్థవంతంగా వినియోగిస్తున్న టాప్ 10 పెర్ఫార్మర్స్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈ ఆత్మీయ భేటీ జరిగింది. ఈ సందర్భంగా లోకేశ్... పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ నేపథ్యం, కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ, సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగుతున్న కార్యకర్తల సేవలను ఆయన అభినందించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, వారి శ్రమను ఎన్నటికీ విస్మరించబోమని లోకేశ్ భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఇలాగే పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు మంత్రి లోకేశ్‌తో నేరుగా మాట్లాడే అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ అప్పుల్లో భారీ తేడా ఉంది... గవర్నర్ జోక్యం చేసుకోవాలి: బొత్స

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అప్పుల విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ తప్పుడు, అసంపూర్ణ సమాచారాన్ని శాసనమండలికి సమర్పించిందని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు బుధవారం ఒక లేఖ రాశారు. ఫిబ్రవరిలో జరిగిన మండలి సమావేశాల్లో ఓ ప్రశ్నకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన సమాధానంలో వాస్తవ అప్పుల వివరాలు పూర్తిగా లేవని, గణాంకాలను తక్కువ చేసి చూపారని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ కాపీని వైసీపీ మీడియాకు విడుదల చేసింది. ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం అప్పులు రూ. 60,485 కోట్లుగా పేర్కొన్నారని, అయితే కాగ్ (జూ+) ఆడిట్ ప్రకారం వాస్తవ నికర అప్పులు రూ. 81,082 కోట్లుగా ఉన్నాయని బొత్స వివరించారు. ఈ రెండింటి మధ్య రూ. 20,500 కోట్లకు పైగా తేడా ఉందని, దీనికి సరైన కారణాలు కనిపించడం లేదని తెలిపారు. ఆర్‌బీఐ నుంచి తీసుకున్న 'వేజ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు', పబ్లిక్ అకౌంట్ కింద ఉన్న డిపాజిట్లు, రిజర్వ్ ఫండ్స్ వంటి ముఖ్యమైన అంశాలను ప్రభుత్వం తన లెక్కల్లో కలపలేదని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, 2025-26లో ఆఫ్-బడ్జెట్ రుణాలు ఏవీ లేవని ప్రభుత్వం చెప్పడం కూడా సరికాదన్నారు. మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు సమీకరించారని, ఇవి కూడా ప్రభుత్వ అప్పుల కిందకే వస్తాయని గుర్తుచేశారు. శాసనసభకు తప్పుడు సమాచారం ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని బొత్స అన్నారు. ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకుని, తప్పుడు సమాధానాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అలాగే, ఈ తేడాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాధనానికి సంబంధించిన విషయాల్లో పారదర్శకత చాలా అవసరమని బొత్స తన లేఖలో స్పష్టం చేశారు.

## హబీబ్ భాష కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కూటమి ప్రభుత్వం


**ఎర్రగొండపాలెం**
మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పట్టణం ఇందిరానగర్ కి చెందిన షేక్ కరిమున్ ఔ/గా హబీబ్ బాషా గత నాలుగు సంవత్సరాల క్రితం మరణించినారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ పొంది క్రియాశీలక కార్యకర్తగా పనిచేసిన హబీబ్ కుటుంబానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవతో తెలుగుదేశం పార్టీ తరఫున ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందేలా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చామగడ్డ వంతెన పనులను వేగవంతం చేయండి

**గూడెం కొత్తవీధి,**
అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ పరిధిలోని చామగడ్డ గ్రామంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను వేగవంతం చెయ్యాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు సూచించారు. ట్రైబల్ వెల్ఫేర్ డి.ఈ.ఈ రఘునాథ రావు నాయుడుతో కలిసి బుధవారం పనుల పురోగతిని సమీక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులకు సూచించారు. ఈ బ్రిడ్జి పూర్తయితే చామగడ్డ నుంచి అమ్మవారి దారకొండ పంచాయతీలకు వెళ్లే ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఏ.ఈ.ఈ యాదకిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ముర్ల కోటేశ్వరరావు, గాబ్రియేలు, గ్రామస్తులు లక్ష్మణరావు, వర్క్ ఇన్స్పెక్టర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను లోకేస్ దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నేత జీవీ సుబ్బారెడ్డి..

**బద్వేల్ నియోజకవర్గం** బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన టిడిపి నేత జీవీ సుబ్బారెడ్డి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. చాలాకాలంగా పరిష్కృతం కానీ చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల పోయిందని, దానికి పరిహారంగా 24 లక్షల డబ్బులు వచ్చిందన్నారు. కొత్తగా స్కూల్ నిర్మాణం కోసం 50 సెంట్లు స్థల సేకరణ కూడా జరిగిందని, అయితే తర్వాత స్కూల్ నిర్మాణానికి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జీవీ సుబ్బారెడ్డి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త పాఠశాల నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులు అవసరమని, అందుకోసం అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ వెంటనే స్కూల్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. పిల్లలు పడుతున్న ఇబ్బందులను, స్కూల్ స్థితిగతులను తన దృష్టికి తెచ్చిన జీవీ సుబ్బారెడ్డిని లోకేష్ ఈ సందర్భంగా అభినందించారు. బద్వేల్లో రాజకీయ పరిస్థితులు తనకు తెలుసని త్వరలోనే సముచిత నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా లోకేష్ అన్నారని జీవీ సుబ్బారెడ్డి తెలిపారు.



# కేసీఆర్, హరీశ్ పిటిషన్లు.. పీసీ ఘోష్ కమిషన్ పై తీర్పు వాయిదా

ఈ వివాదం 2024 మార్చిలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 6తో మొదలైంది. మేడిగడ్డ, అన్నారం వంటి బ్యారేజీల వైఫల్యాల వెనుక ఉన్న అసలు కారణాలను వెలికితీయాలని ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే, దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు స్మితా సభర్వాల్ వంటి కీలక అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని, కనీసం తమ వాదనలు కూడా వినకుండా అభియోగాలు మోపుతున్నారని వారు తమ పిటిషన్లలో పేర్కొన్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం తన నిర్ణయాన్ని బలంగా సమర్థించుకుంది. ప్రజా ధనం దుర్వినియోగం అయిన ప్రాజెక్టులో నిజాలను నిగ్గుతేల్చడమే తమ లక్ష్యమని, ఇందులో ఎలాంటి రాజకీయ కక్షసాధింపులు లేవని స్పష్టం చేసింది. ఇప్పటికే రికార్డుల ఆధారంగా విచారణ జరిగిందని, అందరికీ నోటీసులు కూడా ఇచ్చామని కోర్టుకు వివరించింది. ఇరుపక్షాల మధ్య వాదోపవాదాలు ముగిసినా, జడ్జిమెంట్ వాయిదా పడటంతో ఈ నెల 22వ తేదీ తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది.

# బెంగాల్‌లో లక్షలాది ముస్లిం ఓట్లను న్యాయపరిశీలనలో ఉంచారు:

పశ్చిమ బెంగాల్‌లో ఆయా నియోజకవర్గాల్లో పెద్ద మొత్తంలో ముస్లింల పేర్లను న్యాయ పరిశీలన జాబితాలో ఉంచడంపై మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంషేర్‌గంజ్ నియోజకవర్గంలో 55 శాతం మంది ముస్లింలు, మోతాబరిలో 54.2 శాతం, మణిక్‌చక్‌లో 50 శాతం, బెర్హంపూర్‌లో 61.6 శాతం మంది ముస్లింల పేర్లు పరిశీలన జాబితాలో నిలిచిపోయాయని ఆరోపించారు. రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో లక్షలాది మంది ముస్లింల ఓటు హక్కును ప్రశ్నార్థకంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి ఓటు హక్కు విషయమై 'ఫారెనర్స్ ట్రైబ్యునల్' ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ఆ నిర్ణయం వెలువడే వరకు వారు ఓటు వేయలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల లోపు 'ఫారెనర్స్ ట్రైబ్యునల్' సభ్యులను ఏర్పాటు చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని కోరారు. తమ పేర్లు గల్లంతయ్యాయని లక్షలాది మంది ఓటర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎన్నికలకు ముందే నిర్ణయం తీసుకోవడం ద్వారా అందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు

# తమిళనాడులో ఈసీ కొరడా...

ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం. సాయికుమార్‌ను కొత్త సీఎస్‌గా నియమించింది. ఈ మార్పులను వెంటనే అమలు చేసి, బుధవారం సాయంత్రం 6 గంటలలోపు నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాత వైఖరి, పారదర్శకత కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. ఈ మార్పులతో పాటు పరిపాలనలో మరో కీలక మార్పు కూడా చేసింది. డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ (డీవీఏసీ) చీఫ్‌గా ఉన్న డేవిడ్సన్ దేవశిర్వతంను బదిలీ చేసి, ఆయన స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారి సందీప్ మిట్టల్‌ను నియమించింది. మిట్టల్, డీవీఏసీతో పాటు ఆర్మ్‌డ్ పోలీస్ విభాగం అధిపతిగా కూడా వ్యవహరిస్తారు. బదిలీ అయిన అధికారులకు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎలాంటి ఎన్నికల సంబంధిత విధులు కేటాయించవద్దని ఎన్నికల సంఘం తన ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకున్న తరుణంలో అధికార యంత్రాంగం దుర్వినియోగం కాకుండా, ప్రజలకు స్వేచ్ఛాయుత ఎన్నికలపై నమ్మకం కలిగించేందుకే ఈసీ ఇలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# వందేళ్లయినా అమరావతి పూర్తి కాదు

వందేళ్లయినా పూర్తికాని అమరావతి పేరుతో కేవలం దోపిడీ చేస్తున్నారని, రాష్ట్రం అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతోనే జగన్ ఈ కొత్త ప్రతిపాదన తెచ్చారని సమర్థించారు. "ఒకవేళ మావిగన్ నచ్చకపోతే ఆ ప్రాంతానికి అయోధ్య అని పేరు పెట్టుకోండి, కానీ దోపిడీ మాత్రం ఆపండి" అని అన్నారు.
ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడినందుకు రాధాకృష్ణ తక్షణమే క్షమాపణలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. కాశీకి వెళ్లి సిగ్గుశరం వదిలేసి వచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు 4 లక్షల కోట్లు అప్పు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. వాలంటీర్ల విషయంలో ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎందుకు బయటపెట్టడం లేదని అడిగారు. కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. అమరావతిలో రాధాకృష్ణ 'బ్యాచ్' ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# అదానీకి అమెరికా కోర్టులో ఊరట...

ఈ కేసులో గౌతమ్ అదానీతో పాటు ఆయన బంధువు సాగర్ అదానీని కూడా ప్రతివాదిగా చేర్చింది. అయితే, ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా వ్యతిరేకించింది. తమ పిటిషన్‌లో కీలక అంశాలను ప్రస్తావించింది. ఈ కేసు పూర్తిగా భారత్‌కు సంబంధించినదని, దీనిపై విచారణ జరిపే అధికారం అమెరికా కోర్టులకు లేదని స్పష్టం చేసింది. అదానీ గ్రీన్ ఎనర్జీ 2021లో జారీ చేసిన బాండ్ల అమ్మకం అమెరికా వెలుపల జరిగిందని, ఈ బాండ్ల కాలపరిమితి కూడా ముగిసిందని తెలిపింది. 2024లో అసలు, వడ్డీతో సహా పెట్టుబడిదారులకు పూర్తి సొమ్మును తిరిగి చెల్లించామని, కాబట్టి ఎవరికీ ఆర్థిక నష్టం జరగలేదని కోర్టుకు వివరించింది. ఈ నేపథ్యంలో కేసును ప్రాథమిక దశలోనే కొట్టివేయాలని అదానీ తరఫు న్యాయవాదులు అభ్యర్థించారు. వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, పిటిషన్‌పై విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఇది అదానీకి తొలి విజయం కాగా, సుదీర్ఘమైన విచారణ ప్రక్రియను తప్పించుకునేందుకు ఆయనకు ఒక అవకాశం లభించినట్లయింది

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
గురువారం 09
ఏప్రిల్ 2026

# కోహెడ పండ్ల మార్కెట్ పై హరీశ్ రావు

# అబద్ధపు ప్రచారం చేస్తున్నారు..

## -పండ్ల మార్కెట్ రైతులను,వ్యాపారులను మోసం చేసిన చరిత్ర BRS పార్టీది.



మార్కెట్ ను సర్వం ముంచిన చరిత్ర హరీశ్ రావు కే దక్కుతుంది..దీ=ా నాయకులు ఇంకోసారి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు..
రెండు స్థలాలు మార్కెట్ కి సంబంధించినవే..ఒకటి హోల్ సెల్ మార్కెట్..మరొకటి అంతర్జాతీయ స్థాయి మార్కెట్.(ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్) దుష్ప్రచారాలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.
.......AMC చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హెచ్చరిక.
కోహెడ పండ్ల మార్కెట్ స్థలం పైన మాజీ మంత్రి హరీశ్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై కాంగ్రెస్ నాయకులపై ఈర్ష్య భావజాలంతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి ఆరోపించారు..
మంగళవారం ఉదయం తొర్రూరు లోని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యుల తో కలిసి చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.......కోహెడ లో పండ్ల మార్కెట్ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2011 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 178:09 ఎకరాలు కేటాయించింది...గడిచిన 10 సంవత్సరాల దీ=ా పాలనలో ఎలాంటి పురోగతి సాధించలేదని ఆరోపించారు..కొత్తపేట లో ఉన్న పండ్ల మార్కెట్ ను కరోనా వైరస్ పేరుతో కమీషన్లకు కక్కుర్తి పడి రాత్రికి రాత్రి 2020 సంవత్సరంలో ఎలాంటి జీవో జారీ చేయకుండా రోడ్డు మీదకి పంపించారని అన్నారు....అప్పటి దీ=ా ప్రభుత్వం మీూా లు కోహెడ కి సుమారు 5 కోట్లు కేటాయించి తాత్కాలిక టెంట్లతో ఏర్పాటు చేస్తే ఒక్క గాలివాన కు కొట్టుకుపోయిందని అన్నారు..ఆ తర్వాత 2021 సంవత్సరంలో సుమారు 4 కోట్లు ఖర్చు పెట్టి ఖు= బినామీల మీద ఉన్న బాటసింగారం ఎవీణూా లాజిస్టిక్ పార్కు కు తరలించారని తెలిపారు..వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ నిర్మాణం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు..ఇప్పుడు ఉన్న 178:09 ఎకరాల మార్కెట్ స్థలాన్ని మార్కెట్ ఎగుమతులు దిగుమతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లకు అనుమతి కోసం ు+××జ కి ఇవ్వడం జరిగింది అన్నారు..దీనిలో వేరే ఉద్దేశం లేదని చెప్పారు..ఇప్పటికే ఉన్న భూమికి అదనంగా సర్వే నంబర్ 167/1 లో సుమారు 239 ఎకరాలు కొహెడ మార్కెట్ కి ఇస్తూ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది..రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంతర్జాతీయశీగా ఎగుమతులు దిగుమతులు చేసేందుకు ఈ రెండు స్థలాలు ఉపయోగపడతాయని అన్నారు...హరీష్ రావు గారు ఇతర సంస్థలకు భూములు ఇస్తున్నారన్న ఆరోపణలు పచ్చి అబద్ధాలు అన్నారు..పని లేని విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు..త్వరలోనే కోహెడలో అంతర్జాతీయ స్థాయి పండ్ల మార్కెట్ కి శంకుస్థాపన చేస్తామని రైతుల ఉద్యానవన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చెప్పారు.ఒక స్థలం హోల్ సెల్ వ్యాపారం కోసమని,మరొకటి జాతీయ అంతర్జాతీయ మార్కెట్ ఎగుమతుల దిగుమతుల కోసమని చెప్పారు..రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు..దీ=ా పార్టీ మీూా లు ఇబ్రహీంపట్నం నాయకులు కోహెడ పండ్ల మార్కెట్ గురుంచి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు..రైతుల భూములు ఉంటే తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు..కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులు...దీ=ా నాయకులతో సమావేశం పెట్టడం కాదని...దమ్ముంటే మార్కెట్ వ్యాపారులు రైతులతో మాట్లాడాలని సవాల్ చేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జప్త్ర,బాస్కర చారి...సభ్యులు బండి మధుసూదన్ రావు...పన్యాల జైపాల్ రెడ్డి...మేకం లక్ష్మి...గణేష్ నాయక్...మచ్చెందర్ రెడ్డి.. రఘుపతి రెడ్డి...గోవర్ధన్ రెడ్డి...నవరాజ్...వెంకటేశ్వర్లు గుప్తా...ఇబ్రహీం...తో పాటు పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.




## ఏబీఎన్ రాధాకృష్ణపై వన్ టౌన్ పీఎస్ లో ఫిర్యాదు

కడప ၂ ఏప్రిల్ 8
మహిళలను అవమానించేలా తప్పుడు వార్తలు రాసిన ఏబీఎన్ ఎండీ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, సురేష్ బాబు బుధవారం కడప వన్ టౌన్ పీఎస్లో ఫిర్యాదు చేశారు. జర్నలిజం ముసుగులో జరుగుతున్న ప్రచారంపై సీఎం చంద్రబాబు స్పందించాలని, మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకునే ధైర్యం ప్రభుత్వానికి ఉందా లేదా రాజకీయాల కోసం మౌనం వహిస్తారా అని నేతలు ప్రశ్నించారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో నూతన హ్యాండ్ బోర్ ప్రారంభం

కమలాపురం ၂ ఏప్రిల్ 8
కడప జిల్లా కమలాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అగాపే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన హ్యాండ్ బోర్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ చైర్మన్ కె. జాన్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణ రెడ్డి గారు పాల్గొని నూతన బోరును ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, తమ కళాశాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన అగాపే ఫౌండేషన్‌కు, అలాగే దాతలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూటూరు విజయ్ కుమార్, చీూా ఆఫీసర్ మధు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతరులు పాల్గొన్నారు



## చంద్రబాబుపై వారాంతపు పలుకులు రాసే దమ్ముందా..?

### - ఆంధ్రజ్యోతి రాధాకృష్ణకు చాపాటి సూటి ప్రశ్న

.పోరుమామిళ్ల, ఏప్రిల్ 08( : మావిగన్ పై ఐవిఆర్ ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని చంద్రబాబు నాయుడుకు వైయస్సార్సీపి రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి సవాల్ విసిరారు. వైఎస్సార్సీపీ శ్రేణుల భార్యలపై రోత రాతలు రాస్తే బూతుల కిట్టుకు బూతు పురాణం తప్పదని ఆంధ్రజ్యోతి రాధాకృష్ణకు హెచ్చరిక జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎదిరించిన ధీరుడు జగన్ అన్నారు. రాష్ట్ర రాజధానిని అతి తక్కువ ఖర్చుతో వేగవంతంగా అభివృద్ధి చేసేందుకు వైఎస్ జగన్ వదిలిన రామబాణం మావిగన్ అన్నారు. అలాంటి గొప్ప ప్లాన్ పై మేధావుల అభిప్రాయాలు తీసుకోకుండా జగన్మోహన్ రెడ్డిని ట్రోల్స్ చేయడం టిడిపి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. చంద్రబాబుకు దమ్ము ధైర్యం ఉంటే మావిగన్ పై ఐ వి ఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ఏబీఎన్ రాధాకృష్ణ వాడిన మాటలు మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశాయని, రాధాకృష్ణకు మహిళలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వారాంతం పలుకుల్లో రాధాకృష్ణకు దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబును టిడిపి శ్రేణుల్ని విమర్శించాలి అన్నారు. రాధాకృష్ణ వైయస్ఆర్సీపీ శ్రేణులకు,మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, రాధాకృష్ణ గ్లోబల్స్ ప్రచారం చేసి జగన్ ను 2029 లో ఓడించాలనుకోవడం పగటికలే అన్నారుచాపాటి

## పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయండి

### -DDO వెంకట శేషయ్య

పోరుమామిళ్ల, ఏప్రిల్ 08(
స్థానిక మేజర్ పంచాయతీలో పారిశుధ్యం మెరుగుకు సిబ్బంది అధికారులు సమిష్టిగా కృషి చేయాలని డిడివో వెంకట శేషయ్య పేర్కొన్నారు. బుధవారం శ్రీ శక్తి భవన్లో పోరుమామిళ్ల పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడివో మాట్లాడుతూ... మేజర్ పంచాయతీలో నిధులను పారదర్శకంగా ఖర్చు చేయడంతో పాటు తాగునీరు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్మికులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం విధుల్లో తప్పక పాల్గొనాలన్నారు. సచివాలయ, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీరిపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. పనిచేయని వారికి జీతాలు నిలిపివేయాలని ఆదేశించారు. ప్రతిరోజు నిరంతర పర్యవేక్షణ చేస్తూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ క్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, పిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాశినాయన నూతన తహసీల్దార్ గా లక్ష్మీనారాయణ

.కాశినాయన, ఏప్రిల్ 08 శ్రీ అవధూత కాశి నాయన మండల నూతన తహసిల్దార్ గా మునగాల లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మైలవరం మండల తహసిల్దారుగా పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా కాశి నాయన మండలానికి రావడం జరిగింది. నూతన తహసిల్దార్ ను కార్యాలయ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్ఐ, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు



కాశినాయన ఏప్రిల్: 8( కాశి నాయన మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో సేద తీరుతున్న అనాధ వృద్ధురాలైన లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని వరికుంట్ల ఎస్టి కాలనీకి చెందిన లక్ష్మమ్మకు భర్త పిల్లలు లేరు. మెతుకు కోసం, బ్రతుకు కోసం ఇతరుల మీద ఆధారపడుతున్న లక్షుమ్మకు గత ఆరు నెలల క్రితం సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తమ సేవాశ్రమానికి తీసుకొచ్చి ఆశ్రయం కల్పించారు. బుధవారం ఉదయం ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో సంస్థ ప్రతినిధులు కర్నాటి మద్దిరెడ్డి, సుంకె వెంకటేశ్వర్లు, కొండా ఫణింద్రా రెడ్డి, చిన్ని సునీల్ కుమార్ లు కలిసి సంప్రదాయ పద్ధతితో అంత్యక్రియలు నిర్వహించారు.

## పిఈటి అధ్యాపకులు బహుశాస్త్ర కోవిదులు


### ఉన్నత విద్య కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానేశ్వర్



ప్రొద్దుటూరు ఏప్రిల్ 8
పిఈటి అధ్యాపకులు బహుశా కోవిదులని ఉన్నత విద్య కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు బుధవారం స్థానిక రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరం ప్రాజెక్ట్ స్పోర్ట్స్ మీట్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ శిక్షణ పొందుతున్న విద్యార్థులు అన్ని రకాలుగా శిక్షణ పొందుతారని అన్నారు వ్యాయామ శిక్షణ పొందిన పిఈటి ఉపాధ్యాయులు పాఠశాలల్లో కేవలం క్రీడలే కాకుండా వారు ఆరోగ్య విద్యా యోగ నృత్యం క్రమశిక్షణ కవాతు లాంటి అన్ని రకాలు తెలిసిన బహుశాస్త్ర కోవిదులని ఆయన కొనియాడారు. అనంతరం క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. వ్యాయామ విద్యార్థులు ట్రాక్ మరియు ఫీల్డ్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రవిశంకర్,ప్రాజెక్టు స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నరసింహ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ వినోద్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యల పరిష్కారంలో రాజీ ప్రసక్తే లేదు

### - మున్సిపల్ కమిషనర్ రమాదేవి




బి. కొత్తకోట ఏప్రిల్ 8၂ ; బి .కొత్తకోట నగర పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారంలో రాజీపడే ప్రసక్తే లేదని మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. బుధవారం ఆమె మున్సిపల్ పరిధిలోని బద్దిగుట్టపల్లి, బిలాల్ మసీద్, హడ్కో కాలనీ, ప్రభుత్వాసుపత్రిలో తాగునీటి సమస్యలపై తీవ్రంగా స్పందించి వెంటనే నాలుగు కొత్త బోర్ మోటార్లు బిగించి సమస్య పరిష్కరించినట్లు చెప్పారు. అదేవిధంగా మున్సిపల్ టాక్స్ లు గత ఏడాది కంటే ఈ ఏడాది 13 శాతం టాక్స్ పెరిగాయని ప్రభుత్వాదేశాలు మేరకు ఈనెల 30వ తేదీ వరకు 50 శాతం వడ్డీ తగ్గింపు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతోపాటు నగర పంచాయతీలో మురికినీటి కాలువలకు కాంట్రాక్టు చేసేవారు టెండర్స్ కు ఆహ్వానించడం చెప్పారు. అదేవిధంగా 1-04-2026 నుండి 31-03-2027 వరకు రుసుములు వసూలు చేసుకుని హక్కులకు మూడవ షార్ట్ టెండర్ కోరుతున్నట్లు చెప్పారు.1. టెండర్ షెడ్యూల్ కొరకు దరఖాస్తు స్వీకరించుటకు ఈనెల 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు గడువు విధించినట్లు చెప్పారు.10-04-2026 వ తేదీ ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో హాజరైన టెండర్ దారుల ఎదుట టెండర్లు తెరవబడుతుందని విలేకరులకు తెలిపారు

## డిప్యూటీ ఎంపీడీవో గా బాలకృష్ణ నాయక్



తంబళ్లపల్లె ఏప్రిల్ 7 ;తంబళ్లపల్లె మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎం బాలకృష్ణ నాయక్ కు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించినట్లు చిత్తూరు జిల్లా నుండి ఉత్తర్వులు అందాయి. బాలకృష్ణ నాయక్ కు పదోన్నతి లభించడంపై ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోలు పివి ప్రసాద్, మారుతీ కుమార్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఆఫీస్ సబార్డినేట్లు నాగరాజు, ఖయ్యూం లు ప్రత్యేకంగా అభినందించారు. గత నాలుగేళ్లుగా మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చేసిన సేవలు కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ నాయక్ మండల పరిషత్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## మూగజీవులకు దాహం తీర్చిన ఎన్నారై రాజశేఖర్

అట్లూరు ఏప్రిల్ 8 మూగజీవులు దాహం తీర్చిన కుంభగిరి టిడిపి నాయకులు పాలకొండ రాజశేఖర్ రెడ్డి జెసిపి సుబ్బారెడ్డి కలిసి ట్రాక్టర్ తో అట్లూరు దగ్గర నుండి సిద్వాటం పోయే రహదారి వెంబడి ఫారెస్ట్ లోనే మూగజీవులకు త్రాగు నీరు తొట్లను నింపి మానవత్వాన్ని చాటుకున్నారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
గురువారం 09
ఏప్రిల్ 2026

# గర్భిణీలు జాగ్రత్తలు పాటిస్తూ ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి:





## - జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 8:-
రంగారెడ్డి జిల్లా, గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలంలో శారీరక శ్రమ ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం మారుతున్న జీవనశైలితో వ్యాయామం తగ్గి, మానసిక ఒత్తిడి పెరిగిందని తెలిపారు. దీనివల్ల చిన్న వయస్సులోనే అనేక వ్యాధులు వస్తున్నాయని అన్నారు. సంపద కంటే ఆరోగ్యమే ముఖ్యమని, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.

గర్భిణీలు పోషకాహారం తీసుకుంటూ ఆశా వర్కర్ల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు పొందాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల శాతం 57% ఉన్నదని, సాధారణ ప్రసవాలను మరింత ప్రోత్సహించాలని వైద్య అధికారులకు సూచించారు. శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. గర్భ నిర్ధారణ నుండి ప్రసవం వరకు అన్ని వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు సూచించారు.

అనంతరం హెచ్‌పీవీ వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, టీకా తీసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ వ్యాక్సిన్ మహిళల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ఉపయోగపడుతుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు ఇది అత్యంత ఉపయోగకరమని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, జిల్లా ఆరోగ్య శాఖ ద్వారా ఉచితంగా అందుబాటులో ఉందని చెప్పారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

జిల్లాలో ప్రసూతి ప్రసవానంతర సేవలు సమగ్రంగా అందిస్తున్నామని, మాతృ మరణాలు గణనీయంగా తగ్గాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితా దేవి తెలిపారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ జిల్లాలో 22 కేంద్రాల్లో ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదమ్, పీడీ డీఆర్‌డీఓ, సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ సంతోషి, డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మెదక్ విద్యుత్ కార్యాలయం ముందు అర్టిజన్‌ల నిరవధిక సమ్మె



మెదక్,ఏప్రిల్ 08(హైద్రాబాద్ ఎస్టేట్):
విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టివిఏఈ జెఏసి) ఆధ్వర్యంలో సమ్మె సైరన్ మోగింది.బుధవారము మెదక్ డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నిరవదిక సమ్మె కార్యక్రమం నిర్వహించారు.ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింప జేయాలని,సమాన పనికి సమానవేతనం అందజేయాలని ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మరియు మీటర్ రీడింగ్ వర్కర్లను మరియు పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ఓసి వర్కర్లను విద్యుత్ సంస్థలను విలీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జోగిపేట డివిజన్ విద్యుత్ కార్మికులకు ఎస్పిడిసిఎల్ జెఏసి నాయకులు శరత్,పృథ్వీ గౌడ్, శ్రీశైలం,వెంకట్ చారి,డిమాండ్ చేశారు.కార్మికులకు మద్దతు తెలిపారు.అనంతరం యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికులకు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా విద్యుత్ కార్యాలయం ముందు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో సత్యం గుప్తా, మొగులయా,రమావత్ గోపాల్,రాజుగౌడ్,శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రక్షణ రంగ పెట్టుబడులకు టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఆసక్తి

## తెలంగాణలో డిఫెన్స్ హబ్ విస్తరణకు సంకేతాలు



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 8:-
హైదరాబాద్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని టాటా లాక్‌హీడ్ మార్టిన్ ఎయిరోస్ట్రక్చర్స్ సంస్థ సీఓఓ, మేనేజింగ్ డైరెక్టర్ టిమ్ రైఫిల్ హైదరాబాద్ జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ భారతదేశంలో జ-130జీ సూపర్ హెర్క్యులిస్ విమానాల ఫైనల్ అసెంబ్లీ లైన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌తో కలిసి ఖీ-16 వింగ్స్ తయారీకి ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకున్నట్లు వివరించారు. రక్షణ రంగంలో ఎయిర్‌క్రాఫ్ట్ ఎంఆర్ఓ ఫెసిలిటీతో పాటు డిఫెన్స్ హబ్‌గా తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్నట్లు టిమ్ రైఫిల్ వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న అనుకూల పారిశ్రామిక వాతావరణం, మౌలిక వసతులు, నైపుణ్య మ్యాన్ పవర్ వంటి అంశాలు పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రక్షణ రంగంలో మరింత విస్తరణకు తెలంగాణ ముఖ్య కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నట్లు చర్చలు జరిగాయి.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పర్యవేక్షించిన క్యాతనపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ గోడిశెల సంధ్యారాణి





హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మునిసిపల్ చైర్ పర్సన్ గోడిశెల సంధ్యారాణి మరియు వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు మున్సిపాలిటీ అధికారులతో కలిసి స్థానిక డబుల్ బెడ్ రూమ్ లో ఉంటున్న కుటుంబాలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిధిలోని పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని మరియు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి కాకముందే కనీస సౌకర్యాలు కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 231 ఇండ్లు ఇవ్వగా ఇప్పటికీ అందులో ఎటువంటి సౌకర్యాలు లేక కేవలం 10 కుటుంబాలు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్నారని విమర్శించారు. కరెంటు మరియు నీటి సౌకర్యం కల్పిస్తే పేదలందరూ తమకు వచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సంతోషంగా జీవిస్తారని తెలిపారు. వెంటనే డబుల్ బెడ్ రూమ్ పరిధిలో శుభ్రపరిచి బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధికై ప్రభుత్వ సహాయం కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కౌడగాని సాంబయ్య , జుంజుపల్లి శశి కుమార్, మద్దెల శంకర్, ముని, వెనంక శ్రీనివాస్, బొమ్మ భూమయ్య గౌడ్, జక్కనబోయిన మంజుల, కొప్పి రాజశేఖర్, ఆర్నె సంధ్య, గండమాల కృపానందం, రంగ లక్ష్మీ, బబ్బెర స్వర్ణలత, బి.ఆర్.ఎస్ చెన్నూరు నియోజక వర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్ సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రెవెల్లి ఓదెలు, జిలకర మహేష్, అనిల్ రావు, యూత్ నాయకులు ఆర్నె సతీష్, రామిడి లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# వనస్థలిపురంలో ఆర్కే కలెక్షన్ వస్త్రాలయం ప్రారంభోత్సవం

## --నాణ్యతే మా ప్రాముఖ్యత

హైదరాబాద్ ఎస్టేట్ ఎల్బీనగర్ (ప్రతినిధి) వనస్థలిపురంలో ఆర్కే కలెక్షన్ వస్త్రాలయం ఘనంగా ప్రారంభోత్సవం నిర్వాహకులు వారి కుటుంబ సమూహంతో ప్రారంభించాము , నిర్వాహకులు మాట్లాడుతూ వెరైటీ, పట్టు ఫ్యాన్సీ బెనారస్ కంచి శారీస్ అందుబాటులో మా షోరూంలో కల్పించాము ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజేష్ సిబ్బంది ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం.

## Xతెలంగాణ మలిదశ ఉద్యమ నేత దుగ్యాల రవీందర్ రావు.

హైదరాబాద్ ఎ స్టేట్ మద్దిరాల (ప్రతినిధి )
తుంగతుర్తి మండలం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మలిదశ తెలంగాణ ఉద్యమకారులు దుగ్యాలరవీందర్ రావు బుధవారం మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి మాకు 20 వేల పెన్షన్ 250 గజాల భూమి ఉచిత ఆరోగ్యశ్రీ కార్డులు ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని చెప్పి మరిచిపోయారు
ఎంతోమంది ఉద్యమ నేతలు ఉద్యమంలో మరణించినప్పటికీ ఆనాడు నుండి ఈనాటి వరకు పోరాటం చేసిన ఉద్యమకారులకు నూతన తెలంగాణ గవర్నమెంట్ కాంగ్రెస్ వాగ్దానాలు చేసి ఇంతవరకు ఉద్యమకారులకు ఏమి ఇవ్వకుండా రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ మాకు ఏమీ అవకాశాలు కల్పించకుండా ఉద్యమ నేతలు నేలకు రాలిపోతున్న పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు అదేవిధంగా ఈ మధ్యకాలంలో పార్లమెంట్లో గాలమెత్తిన ఎమ్మెల్సీ రాములమ్మ విజయశాంతి మాట్లాడిన మాటలు నిజమని ఆమెకు కృతజ్ఞతలు తెలియపరుస్తూ మాకు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాట ప్రకారం నిలబెట్టుకోవాలని లేనియెడల మేము మరో ఉద్యమంలో నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమకారులను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం. తక్షణమే ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. తెలంగాణ మలిదశ ఉద్యమ నేత దుగ్యాల రవీందర్ రావు. అన్నారు. ఈ కార్యక్రమంలో జానీ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జయసూర్య ని కలిసిన విజయ్ వర్మ పాకలపాటి

## గల్లీ క్రికెట్ ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి



హైదరాబాద్, ఏప్రిల్ 08: శ్రీలంక పర్యటనలో వున్న సినీ దర్శక నిర్మాత, ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్త వీస్ విజయ్ వర్మ పాకలపాటి శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జయసూర్య ని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తాను త్వరలో ప్రారంభించనున్న గల్లీ అండ్ విలేజ్ క్రికెట్ క్లబ్ ద్వారా గ్రామ స్థాయి నుండి పట్టణాల గల్లీ లలోని క్రికెట్ ఆణిముత్యాలని మరింత మెరుగు పెట్టే కార్యక్రమానికి స్వీకారం చుట్టనున్నానని అందుకు తమ ప్రోత్సాహం కావాలని జయసూర్య కి విజయ్ వర్మ చేసిన విజ్ఞప్తి కి శ్రీలంక క్రికెట్ దిగ్గజం సానుకూలంగా స్పందించడం జరిగిందని , త్వరలోనే రిటైర్ అయిన క్రికెట్ దిగ్గజాలని కలిసి గల్లీ అండ్ విలేజ్ క్రికెట్ క్లబ్ కి స్వీకారం చుట్టనున్నట్లు వర్మ తెలిపారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ నిధి సేకరణ కార్యక్రమంలో భాగంగా రోజు శివన్న గూడెం గ్రామపంచాయతీ పరిధిలో.....

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి మర్రిగూడ
ఇంటి ఇంటికి తిరిగి విరాళాలు సేకరించడం జరిగినది గౌరవ శ్రీ శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ. జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం. ముఖ్య అతిథులుగా పాల్గొనిఈ సందర్భంగా వారు.మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీని బడుగు బలహీన వర్గాల పేద ప్రజలే కాపాడుకోవాలని అన్నారు నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా నీడలో అణగారిన వర్గాల హక్కుల కోసం పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి చేయడం కోసం పేదవాడికి కూడు గూడు నీడ కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఐజిల్లా సమితి సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి.మండల పార్టీ కన్వీనర్ బుర్ర శేఖర్. బొల్లం.యాదయ్య అయితగోని వెంకటయ్య ఎన్ కొమురయ్య జి శ్రీను జంగయ్య జీ రాధమ్మ వార్డు మెంబర్.ఇంద్రయ్య తదితరులుపాల్గొన్నారు



హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
గురువారం 09
ఏప్రిల్ 2026

## వైసీపీ ఎమ్మెల్యేల సమక్షంలో రౌడీ మూకలతో మీడియా పై దాడి ఆ పార్టీ విష సంస్కృతి కి నిదర్శనం - రంగయ్య

ఎమ్మిగనూరు ఏప్రిల్ 8 (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)



హైదరాబాద్ ఆంధ్రజ్యోతి కార్యాలయం ముట్టడి లో దాడి కి యత్నించడం అప్రజాస్వామికం అని సమతా సైనిక్ దళ్ రంగయ్య తీవ్రంగా ఖండించారు. ఏదైనా చట్టపరమైన చర్యలతో ముందుకు వెళ్ళాలి గాని ఇలా పత్రికలు కార్యాలయల పై వైసీపీ రౌడీ ముకలతో దాడులు చేయడం మీడియా స్వేచ మరియు ప్రజాస్వామ్యం పై దాడి అని అయన మండిపడ్డారు.గతంలో వైసీపీ పాలనలో మీడియా సంస్థల పై ఆంధ్రజ్యోతి పై అనేక వేధింపులకు పాల్పడిన నిబ్బరం గా నిలిచాయి అని ఆయన పేర్కొన్నారు. ఏకంగా ఎమ్మెల్యే లు రౌడీ మూకలను వెంట వేసుకుని మీడియా కార్యాలయం పై దాడి కి వెళ్లడం వైసీపీ విష సంస్కృతి కి నిదర్శనం అని అయనమండిపడ్డారు.ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణదశాబ్దాలు గా కేసులుకు ఒత్తిడిలకు భయపడకుండా ప్రజా గళం వినిపించే పత్రికను ఛానెల్ ను నడుపుతున్నారు అని జర్నలిజం లో తనకంటూ ఒకబ్రాండ్నిఏర్పార్చుకున్నారు అనిరంగయ్యతెలిపారు.అమరావతి రాజధాని పై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక దాడులు నిరసనలు తో డైవర్షన్ పాలిటిక్స్ కి పాల్పడుతుంది అని అయన తెలిపారు. వైసీపీ బెదిరింపులు దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దాడిని అన్నీ సామాజిక ప్రజా సంఘాలు ఖండించాలని తెలిపారు.కార్యక్రమం లో రాము నర్సింహా శ్రీను యల్లప్ప సమతా సైనికులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా మలేరియా అధికారికి పౌరసన్మానం

తెనాలి (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)




ఎన్టీఆర్ జిల్లా మలేరియా అధికారి ధరావత్ రాజు నాయక్ ను తెనాలి సహాయ మలేరియా అధికారి గారి కార్యాలయము పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నందు మలేరియా మరియు ఫైలేరియా సిబ్బంది ధరావత్ రాజు నాయక్ గుంటూరు జిల్లా సహాయ మలేరియా అధికారిగా పనిచేసి ఉద్యోగున్నతిపై గుంటూరు పట్టణం బయాలజిస్టుగాను,ఎన్టీఆర్ జిల్లా మలేరియా అధికారి గాను ఉద్యోగోన్నతి సందర్భంగా ఏర్పాటు చేశామని సహాయ మలేరియాఅధికారి చిరసాని ప్రభాకరరెడ్డి తెలిపారు. ధరావత్ రాజు నాయక్ గుంటూరు జిల్లా మలేరియా అధికారి వారి కార్యాలయంలో విశేషమైనమైన సేవలు అందించారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు .అనంతరము మలేరియా సబ్ యూనిట్ అధికారులు వంగల పున్నారెడ్డి ,శ్రీకంఠ ఉమాకాంత్ , పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి ,ఫైలేరియా యూనిట్ సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ రవికుమార్ వారిని శాలువాతో పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో భవిష్యత్ కాలంలో కూడా గుంటూరు జిల్లా కి వారి విలువైన సలహాలను అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు బండారు మల్లేశ్వరరావు దాసరి శివ నాగమల్లేశ్వరరావు, ఫైలేరియా సూపర్వైజర్ తిరువీధుల శివరామ ప్రసాద్, విశ్రాంత సూపర్వైజర్స్ కుర్రా రామారావు, ముక్కాల వీరయ్య, నీలా ప్రసన్నబాబు,హెల్త్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్యు మేషన్ డేనీ ఘనంగా నిర్వహించిన క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ భాష పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్

ఎమ్మిగనర్ ఏప్రిల్ 8 (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)





ఎమ్మిగనూర్ స్థానిక నారాయణ పాఠశాలలో క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాషా ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డేనిఘనంగాజరుపుకున్నారు.ఇందులో పిపి-2 మరియు 5 వ తరగతి పూర్తి చేసుకుని ముందు తరగతులకు వెళ్ళుటకు విద్యార్థులకు ఈ కార్యక్రమాన్నినిర్వహిస్తారని , విద్యార్థులు తర్వాత తరగతులు ఉత్సాహంగా వెళ్లి వాటి గురించి తెలుసుకోవాలని పదాల గురించి అక్షరాల గురించి వాక్యాల గురించి మరియు బేసిక్స్ గురించి అవగాహన కలిగి ఉండాలని పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ జాకీర్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, సౌజన్య డీన్ గిరి ప్రసాద్ కో ఆర్డినేటర్ ప్రియాంక, జైబ పాల్గొని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## పీలేరు కు చెందిన న్యాయవాది పూజారి ఎల్లయ్య దారుణ హత్యకు నిరసనగా రేపల్లె కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరణ

రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)

అన్నమయ్య జిల్లా, పీలేరుకు చెందిన న్యాయవాది పూజారి యల్లయ్య దారుణ హత్యకు నిరసనగా, గుంటూరు బార్ ఫెడరేషన్ పిలుపుమేరకు రేపల్లె బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ బుధవారం నాడు కోర్టు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఏకగ్రీవంగా తీర్మానించాయి. ఈ సంఘటన చాలా బాధాకరమైనది విషాదకరమైనది. రేపల్లె బార్ అసోసియేషన్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది ప్రెసిడెంట్. మేక పూర్ణ చంద్ర గారు, వైస్ ప్రెసిడెంట్ ఎండూరి రాజేష్ , జనరల్ సెక్రెటరీ పెదపల్లి జాన్ హనోక్, జాయింట్ సెక్రెటరీ. పి. నాగాంజనేయులు, ట్రెజరర్. జి విజయ్ కుమారి, లైబ్రేరియన్. ఎండి జహంగీర్ బేగ్, లేడీ రిప్రజెంటేటివ్. కె. మమతా సీతారామయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ. ఏ. సూరిబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించటం జరిగినది.

## నేడు బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు ఈ పర్యటనలో భాగంగా భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో నిర్వహించనున్న ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యలపై రైతులు అధికారులతో సీఎం నేరుగా ముఖాముఖి సమావేశమై చర్చిస్తారు అనంతరం సూరేపల్లి పరిధిలోని పంట పొలాలలో సందర్శించి సాగు పరిస్థితులను పరిశీలిస్తారు చివరగా వేమూరు నియోజకవర్గ టిడిపి శ్రేణులతో సీఎం భేటీ కానున్నారు.. ఈ నేపథ్యంలో అధికారులు.. పార్టీ నాయకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు

## బాపట్ల రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి. ..

### -బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్



బాపట్ల: జిల్లా ఇన్చార్జ్ రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ప్రతినిధికేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' కింద బాపట్ల రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైల్వే ఉన్నతాధికారులతో కలిసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, బాపట్ల ప్రజలకు మరియు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పటాన్ రాజేష్, భోగిరి రామారావు, నాగేష్, నర్రా ఏడుకొండలు, గవిని దుర్గ ప్రసాద్, బడుగు పృధ్వీ రాజ్, రాజా నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

## నేడు సీఎం సూరేపల్లి గ్రామానికి రాక సందర్భంగా వాహనాలకు ట్రాఫిక్ మళ్లింపు... -డీఎస్పీ శ్రీనివాసరావు

రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)




భట్టిప్రోలు,వేమవరం, సూరేపల్లి, కోనేటిపురం, పల్లెకోన, రేపల్లె చుట్టుప్రక్కల గ్రామస్థులకు మరియు ఇతర ప్రాంతాల వైపు నుండి భట్టిప్రోలు, రేపల్లె వైపుకు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరిగిందని రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూరేపల్లి గ్రామ పర్యటన సందర్భంగా ది 09.04.2026 వ తేదీన ఉదయం 6 గం,, ల నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకూ భట్టిప్రోలు గ్రామ శివారున జాతీయ రహదారి 216 ఏ వద్ద గల వేమవరం జంక్షన్ నుండి రేపల్లె వైపుకు వెళ్ళే వాహనాలు హైవే మీదుగా రేపల్లె కు మళ్ళించబడినవి. అదేవిధముగా రేపల్లె వైపు నుండి పల్లెకోన మీదుగా కోనేటిపురం వైపుకు వచ్చే వాహనాలను పడమటిపాలెం జంక్షన్ ఆర్చి వద్ద డైవర్షన్ చేసి జిల్లేపల్లి, పెద్దవరం మీదుగా కనగాల వద్ద ఎన్ హెచ్ 216 ఏ లోకి మళ్లించబడినది అని రేపల్లె డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు తెలియపర్చినారు

## గురుకులం హాల్ టికెట్లు విడుదల

### - ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు

రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)



మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల గురుకులాలలో ప్రవేశాలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైనట్లు నిజాంపట్నం బీసీ గురుకులం ప్రిన్సిపాల్ వై నాగమల్లేశ్వరరావు తెలిపారు ఐదో తరగతి బ్యాక్ లాక్ ఖాళీలు ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు ఎంట్రెన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసిన విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని ప్రిన్సిపాల్ కోరారు

## బాపట్ల పట్టణంలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట వైసీపీ నాయకులు ప్లే కార్డులతో నిరసన



బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)

దేశ చరిత్రలో ఎప్పుడు, ఎక్కడా లేనివిధంగా ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఏబీఎన్ లో కొత్త పలుకు పేరుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత లి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలి, పార్టీని ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచ, నికృష్టమైన భాషతో దూషించిన సందర్భంగా బాపట్ల పట్టణంలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట (గడియార స్తంభం సెంటర్) వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న లిరేపల్లె నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పీటా నాగ మోహన్ కృష్ణ లి ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి మెరుగు నాగార్జున బాపట్ల జిల్లా నియోజకవర్గ సమన్వయకర్తలు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు

# ధర్మ రక్షణ కోసం గ్రామ ధార్మిక సమితి సమావేశాలు

రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)



భట్టిప్రోలు మండల కమిటీ సమావేశం లో జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పదవ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామాలలో గ్రామ ధార్మిక సమితుల సమావేశాలు నిర్వహించాలని ఆ సమావేశాలలో హిందూ ధర్మ రక్షణ కోసం దేవాలయాల్లో కమిటీ చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించి నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు 11వ తేదీ రెండవ శనివారం సత్సంగం 13, 25 ఏకాదశి నగర సంకీర్త నలు నిర్వహించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు మహిళా కన్వీనర్ బూర్లె అరుణకుమారి రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ శాసనసభ్యులు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు

రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)

బాపట్ల జిల్లా,వేమూరు నియోజకవర్గం,భట్టిప్రోలు మండలం,సూరేపల్లె గ్రామానికి ఈ నెల 9 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాక సందర్భంగా మంగళవారం వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు నక్క ఆనంద బాబు, ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయ కర్త పి.వెంకటేశ్వర్లు, జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్, తో కలసి భట్టిప్రోలు మండలం పరిధిలో ముఖ్యమంత్రి చేరుకొనే హెలీప్యాడ్, ప్రజా వేదిక, కార్యకర్తల సమావేశం ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,జిల్లా కలెక్టర్ వెంట బాపట్ల, రేపల్లె, చీరాల ఆర్డీఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, బి.శ్రీదేవి, ఆర్ & బి,డి ఈ లు అరుణ,నళిని,వివిధ శాఖల జిల్లా అధికారులు, డి ఎస్పీ ఏ.శ్రీనివాసరావు, సి ఐ ఆంజనేయులు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

## ఏబీఎన్ రాధాకృష్ణ పై మండిపడ్డ మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)

మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాధాకృష్ణ కడుపు కి అన్నం తిన్నే మనిషి అయితే ఇలాంటి వ్యాఖ్యలు చేయడని అతడి చండాలమైన భాషను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. రాధాకృష్ణ నీ నీచమైన చరిత్ర గురించి అందరికీ తెలుసని అలాంటి నువ్వు మహిళల గురించి మాట్లాడటం సిగ్గు చేట్టన్నారు. నీ మీద వచ్చిన విమర్శలకు ఏ రోజైనా సమాధానం చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ నుంచి పార్టీ ని గుర్తు ను డబ్బు ను లాక్కోవడంలో చంద్రబాబు కి బ్రోకర్ వ్యవహరించిన రాధా కృష్ణ చరిత్ర అందరికీ తెలుసునని చెప్పారు.

**--- మావిగన్ తో అమరావతి కోటకు బీటలు.....**

జగన్ ప్లాన్ బీ గా ప్రతిపాదించిన మావిగన్(మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్ తో కూటమి నేతల అవినీతి కోటలు బద్దలవుతున్నాయని చెప్పారు. ఆ భయంతోనే ఎల్లో మీడియా జుగుప్సాకరంగా వ్యక్తిత్వహననానికి దిగుతొందని మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని పై ప్లాన్ బీ గా జగన్ ప్రతిపాదించిన మావిగన్ పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతొందని ఇది చూసి ఓర్వలేక చంద్రబాబు తన ఎల్లో ముఠాను రాక్షసుల్లా రంగంలోకి దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టి మళ్ళించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియా లో నెగిటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారన్నారు. రాజధాని పేరు తో కూటమి కోట్ల రూపాయలు దోచుకోని దాచుకోవడం కోసమని మావిగన్ తప్పు దొవ పట్టించేందుకు ఏబిఎన్ ఇలాంటి నీచ వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే క్షమాపణ చెప్పకపోతే ప్రజలు, మహిళలు నడి రోడ్డు మీద బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి హెచ్చరించారు. ఒక్క అమరావతి ప్రాంతానికే కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మావిగన్ ను జగన్మోహన్ రెడ్డి ప్లాన్ బీ గా ప్రకటించారని వివరించారు. అమరావతి కి పెట్టే ఖర్చు లో కొంతైనా సీమలో పెండింగ్ లో ఉండే ప్రాజెక్టు ల కోసం ఖర్చు చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని కోరారు.

# క్యూబాసంఘీభావ నిధికి విరాళాలు- సిపిఎం

## - నిధులు సేకరిస్తున్న సిపిఎం నాయకులు




ఎమ్మిగనూరు ఏప్రిల్08 (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)
లాటిన్ అమెరికాలో చిన్న దేశమైన క్యూబా దేశాన్ని అమెరికా దేశం లొంగడం లేదు అనిఅనేక ప్రయత్నాలు చేస్తూ చిన్న దేశం క్యూబా సంఘీభావన నిధి సేకరణ సందర్భంగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ఎమ్మిగనూరు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో షాప్ టు షాపు నిధిసేకరణచేస్తున్నమన్నారు. సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గోవిందు మాట్లాడుతూ అమెరికా దేశం ఇరాన్ తర్వాత క్యూబా ను బెదిరించి దురాక్రమణ చేయడంజరుగుతుందన్నారు. అమెరికా ప్రభుత్వం ఇరాన్ దేశంలో ఉన్న సద్దాం హుస్సేన్ లిబియాలో గడాఫీలనుచంపింది .ఆఫ్గనిస్తాన్ లోను సర్వనాశనం చేసింది. ఇటీవల కాలంలో వెనిజులా అధ్యక్షుడు మదురో దంపతులనుఎత్తుకెళ్లిపోయింది. తర్వాత ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై యుద్ధం చేస్తుంది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖొమైనీని హత్య చేసింది. తర్వాత సోషలిస్ట్ క్యూబాను స్వాధీనం చేసుకుంటామని బెదిరించింది. తన మాట వినలేదని అణ్వయుధాలు టెర్రరిస్టులు మాదకద్రవాలు ముద్రలు వేసి ప్రపంచాన్ని నమ్మించాలని ప్రయత్నం చేసింది. దీనికంతా కారణం ఆయిల్ సంపదను సహజ వనరులు స్వాధీనం చేసుకోవడమే అసలు రహస్యం. క్యూబా అనేక విజయాలు సాధించింది విద్యా వైద్యంలో ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతుంది అమెరికా సామ్రాజవాద దురహంకారానికి హెచ్చరికలకు తలవంచలేదు కరోనా.టైంలోప్రపంచవ్యాప్తంగా క్యూబా దేశం లో ఉన్న వైద్య సైతం డాక్టర్లు వైద్య బృందాలను పంపి వ్యాక్సిన్లు అందించి అనేకమంది ప్రాణాలను కాపాడింది. ఇప్పుడు వెనిజులా రష్యా మెక్సికోలా నుండి క్యూబా కు వచ్చే చమురునుఅడ్డుకుంటుంది .ప్రస్తుతం చీకటి అలుముకుంది. ఆసుపత్రుల్లో వైద్య సేవలకు శాస్త్రీయ చికిత్సలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పుట్టిన పసిపిల్లలు సైతం గిలగిలలాడాల్సిన దుస్థితి. పాఠశాలలు కర్మ గారాలు మంచినీటి సరఫరా వ్యవసాయం ప్రజా రవాణా స్తంభించపోతున్నాయి. తీవ్ర ఆహార కొరత మందులు కొరత ఏర్పడింది. ఇండియాతో సహా 185 దేశాలు అమెరికా ఆకాంక్షలనునిరసిస్తున్నాయి. అగ్రరాజ్యం అని చెప్పుకునే అమెరికాకు ఏమాత్రం మానవత్వం లేదు అన్నారు. అమెరికా యుద్ధం అనంతరం మన దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ స్టీల్ సిమెంట్ సహా అన్ని ధరలు పెరిగిపోయాయి. చిన్న హోటల్ వీధి వ్యాపారాలు ఆగిపోయి. భవిష్యత్తులో మరిన్ని వడదుడుకులు ఉంటాయి. ధాన్యం అరటి రొయ్యలు కోడిగుడ్లు మొక్కజొన్న పొగాకు పత్తి పండ్లు ఎగమతులు ఆగిపోయి ధరలు పడిపోయి రైతాంగం దెబ్బతింటుందని గుర్తు చేశారు. కావున ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న పెద్ద వ్యాపారస్తులు చిన్న వ్యాపారస్తులు సామాజిక వ్యక్తులు సామాన్య ప్రజలు క్యూబా దేశానికి సహాయం అందించి మానవతవాదం చాటుకోవాలని సహాయం చేసిన ప్రతి ఒక్కరికి సిపిఎం పార్టీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు రాముడు, సురేష్, కృష్ణ ,అబ్దుల్లా రాముడు ,కాలప్ప, గోపాలు తదితరులు పాల్గొన్నారు



# పాతపట్నం వైసీపీ నుండి జనసేనలోకి భారీగా చేరికలు.

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్,సుడా చైర్మన్ కొరికాన రవికుమార్




పాతపట్నం (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)
పాతపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ మరింత బలోపేతమైంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై సోమవారం పాతపట్నం వైయస్సార్ సీపీ నాయకులు డాక్టర్ రేగేటి షణ్ముఖ రావు ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. సుడా చైర్మన్ మరియు శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి కొరికాన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవానీ సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. పార్టీలో చేరిన 250 మందికి రవికుమార్, భవానీలు జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.
చేరికల కార్యక్రమానికి ముందు పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రి నుండి కె.ఎస్.ఎం ప్లాజా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేన కార్యకర్తల నినాదాలతో పాతపట్నం వీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా కొరికాన రవికుమార్ మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ సామాజిక బాధ్యత, ఆయన సిద్ధాంతాల పట్ల ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న నమ్మకానికి ఈ చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. జనసేన పార్టీలో వారసత్వ రాజకీయాలకు తావులేదని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.
రాబోయే రోజుల్లో పాతపట్నం నియోజకవర్గంలో జనసేన జెండాను రెపరెపలాడించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, జనసైనికులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన ప్రదేశాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

## -- అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు -జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



రేపల్లె (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)
బందోబస్తు విధులు నిర్వహించడానికి విచ్చేసిన పోలీస్ అధికారులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన ప్రదేశాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. గురువారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు.
ఈ నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించనున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి బుధవారం భట్టిప్రోలు మార్కెట్ యార్డ్‌లో జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు. మ్యాప్‌ను చూపిస్తూ సెక్టార్ల వారీగా వారు నిర్వహించవలసిన విధుల గురించి వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెలిప్యాడ్,ప్రజా వేదిక,ఫీల్డ్ విజిట్, క్యాడర్ మీటింగ్ ప్రదేశాలు,కాన్వాయ్ ప్రయాణించే మార్గం, రూఫ్‌టాప్‌లు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లలో విధులు నిర్వహించే వారు అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. బీడీ టీమ్‌లు ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలన్నారు. ట్రాఫిక్,పార్కింగ్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని డ్రోన్లు,సీసీ కెమెరాల ద్వారా ప్రజా వేదిక, హెలిప్యాడ్,కాన్వాయ్ ప్రయాణించే మార్గం మరియు ఇతర కీలక ప్రదేశాల్లో నిఘా ఏర్పాటు చేశామన్నారు. వాటి ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.
అందరూ సమయపాలన పాటిస్తూ,డ్యూటీ పాస్పోర్ట్ లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాల్లో వారు పూర్తి సామర్థ్యంతో విధులు నిర్వహించాలని సూచించారు. విధుల విషయంలో పూర్తి స్పష్టతతో బందోబస్తు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్య



తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం ప్రదర్శించినా, గైర్హాజరు అయినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సత్య బాబు,రేపల్లె,బాపట్ల, చీరాల డిఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, పి.జగదీష్ నాయక్, ఎండి.మోయిన్,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహం చట్టరీత్య నేరం అనే అంశంపై విస్తృత ప్రచారం.



సి బెలగల్ (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)
సి బెళగల్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో బాల్య వివాహ ము చట్టరీత్యా నేరము 22 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అబ్బాయికి 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు అమ్మాయికి వివాహం చేయటం చట్టరితే నేరం. బాల్య వివాహం చేసినందుకు తల్లిదండ్రులు కు మరియు ఇతర బంధువులకు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు కూడా విధించవచ్చు. బాల్య వివాహం విముక్తి రథం గురించి కోడుమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారుల బృందం వారు బాల్య వివాహ ము చట్టరీత్య నేరం అంశము గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను మరియు రాజమ్మఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు బాలింతలు, గర్భవతులు, కిషోర్ బాలికలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న కోట్ల హర్షవర్ధన్ రెడ్డి.



సి బెలగల్ (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)
కోడుమూరు నియోజకవర్గంలోని సి బెలగల్ మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ గోపాలు ఆహ్వానం మేరకు వారి కుమారుడి వివాహ కార్యక్రమానికి బూరాన్ దొడ్డి గ్రామానిలో శ్రీ సీతారాముల వారి దేవాలయం లోని కళ్యాణ వేదికకు హాజరైన మాజీ కుడా చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి గారు, పవిత్ర మంత్రాల నడుమ సుందర పరిమళ పుష్ప విరజితమైన వేదికపై ఏడడుగులు నడిచి మూడు ముళ్ళ బంధంతో ఏకమవుతున్నకాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమానికి సి.బెళగల్ మండల కన్వీనర్ శేఖర్ రెడ్డి పోల్కల్లు పులి రాజు నరసింహులు రామకృష్ణ బూరాన్ దొడ్డి వైసిపి నాయకులు రాజశేఖర్ రెడ్డి ఆర్ గోవర్ధన్ రెడ్డి ఆరు సోమిరెడ్డి కడియాల ఈశ్వరయ్య తిరుపతయ్య ప్రతాప్ రామాంజనేయులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ సమగ్ర అభివృద్ధి కోసం జాతీయ కమిషన్ బిల్లు ప్రవేశపెట్టిన బీద మస్తాన్ రావు యాదవ్

కావలి, (హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి)
మత్స్యకారుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ సమగ్ర అభివృద్ధి కోసం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ "నేషనల్ కమిషన్ ఫర్ ఫిషర్‌మెన్ (వెల్ఫేర్ & సపోర్ట్) బిల్, 2025" ను ప్రవేశపెట్టేందుకు అనుమతి కోరారు. ఈ బిల్లుతో దేశవ్యాప్తంగా మత్స్యకారులు, చేపల సాగుదారులు,మత్స్య కార్మికులు మరియు సంబంధిత వర్గాల సంక్షేమాన్ని కేంద్రంగా ఉంచి జాతీయ స్థాయి కమిషన్ ఏర్పాటు ప్రతిపాదించారు. ఈ కమిషన్ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు, మత్స్యకార సంఘాల మధ్య సమన్వయ వేదికగా పనిచేస్తూ ఉత్పత్తి పెంపు, న్యాయమైన ధరలు, ఎగుమతుల విస్తరణ, నాణ్యత ప్రమాణాలు, ఫుడ్ సేఫ్టీ వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది. చిన్న మత్స్యకారులకు సాంకేతిక మద్దతు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉపాధి భద్రత కల్పించేందుకు విధాన సూచనలు చేస్తుంది. ప్రతి రెండేళ్లకు దేశవ్యాప్తంగా సామాజికఆర్థిక సర్వే నిర్వహించి ప్రభుత్వానికి సూచనలుఅందిస్తుంది. అదేవిధంగా "ఫిషరీస్ ప్రామోషన్ అండ్ డెవలప్‌మెంట్ ఫండ్" ద్వారా సంక్షేమ కార్యక్రమాలు, పరిశోధన, మౌలిక వసతులు, మార్కెటింగ్‌కు మద్దతు అందించనున్నారు. భారత్ ఇప్పటికే చేపల ఉత్పత్తిలో ప్రపంచంలో రెండో స్థానంలో ఉండగా, సరైన విధానాలతో మొదటి స్థానానికి చేరుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మత్స్యకారులు దేశ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధి, ఎగుమతులకు వెన్నెముకలని పేర్కొంటూ, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత అభివృద్ధి ద్వారా స్థిర ఆదాయం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు

